# పొగచుట్ట

సుంకర బలరామకృష్ణ

ఆ! ఓసారి అలా మన పల్లెటూరు వెళ్ళి వద్దామని నా ప్రయత్నం అంటాను. నీవు మాత్రం ఈ ప్రయాణానికి మంగళం పాడకు. పూర్వం భారత నారీమణులు పతిని యుద్ధరంగానికి పంపుతూ, వీర గంధం, రక్త సింధూరం. తరువాత హారతి, మంచి శకునాలూ అందించే వారట. నీవు ఇప్పుడు అవి ఏమి చేయ నక్కర్లేదు కానీ, ఆ రోజు నీసంగతి నాకేం తెలుసు. ఏదో క్రొత్తగా వచ్చిన పెళ్ళానివి కదా! నీ శకునం ఎలాగుంటుందో అని, ఎప్పుడూ ఎదురు వచ్చే మాతృశ్రీని కాదని, నిన్ను ఎదురుగా రమ్మంటే, వచ్చావు. ఆ మహానుభావుడు రైలులో నా కుడి బుగ్గను చుట్టతో కాల్చి వేశాడు. బుగ్గచుర్రు మంది. అంతటితో ఊరుకున్నాడా రైలు బండి ఎక్కుతూ, తనచుట్ట ఆరి పోయిందనిన్నీ, తనకుతికి అంతరాయం కల్గిందనిన్నీ. తోటి ప్రయాణీకులు ఏమిచెస్తున్నారో గుర్తించకుండా గ్రుడ్డిగా రైలు బళ్ళు ఎక్కబోతారని ఏవేవో గొణుక్కుంటు నాతో పాటే రైలెక్కాడు. రైలు పెట్టెలో ఇసుక పోస్తే రాల కుండా ఉంది, జనసమర్దం. వాడు, అనగా చుట్టేశ్వరుడు ఎద్దులా మనుష్యులను చేత్తో త్రోసుకొంటు, ఒక మూల చతికిల పడ్డాడు. నేను కదల లేకపోతున్నాను. నా పాదంపై ఎవత్తి పాదమో పడ్డది, క్రింద పాదం మంట, పైన బుగ్గమంట. ఒక్కసారి ఈ రైలు వాళ్ళనందరిని లోలోపల తిట్టుకొన్నాను. శాల్తీ పాదం తీసింది. కొంత బాధ తగ్గింది. బుగ్గమంట అధికమవుతుంది. ఛీ వెధవది నాకుమచ్చేమిటి? వెనుకటికి నేను చంటి బిడ్డగా ఉన్న దశలో ఒకసారి బాలగుణం తగిలి బిర్రబిగుసుకు పోయానట. అప్పుడు, నాకు చుట్ట కాల్చే సరి అయిన మందుఅని అన్నప్పటికి, మా మాతృశ్రీ ససేమిరా ఒప్పుకొన లేదు. ఇంతకూ, నాకీ ప్రపంచం చూట్టానికి నూకలున్నాయి, ఇన్నాళ్ళకు, ఆ చుట్ట కాల్పు యోగం ఇప్పుడు ఈ పరిస్థితిలో కల్గింది. విధివ్రాత! కళ్ళు చెమ్మగిల్లినవి. రైలు కదలింది. చల్లని గాలి వీస్తోంది. దవడ అదురుతుంది. రైలు టకటక ధ్వని నాదవడకు తాళం వేస్తున్నది.

చుట్టేశ్వరుణ్ణి చూశాను. వాడింకా చుట్టను కాలుస్తున్నాడు. అదియోగ నిద్ర. అరమోడ్పు నేత్రాలతో, చప్పరిస్తు రైలు బండిలా పొగను వదలుతూ ప్రపంచంసంగతే మర్చిపోయి నట్లున్నాడు. చుట్టకాల్పు సంగతి విన్న మా అమ్మ "ఎంత బాధపడ్డావో ..." అంది. ఇది విన్న భార్యాలలామ విచారించటం మాని వేసి, స్త్రీ సహజ చాపల్య కారణంగా, తనలోతను ముసిముసి నవ్వులు నవ్వుకొంటుంది. అప్పుడామె పండుకోతిలా కన్పించింది. పెండ్లి చూపులకు వెళ్ళినప్పుడు ఇలాకోతిలా కన్పించి ఉంటే, నా కొద్దుబాబో ఈ పెళ్ళాం " అని పరిగెత్తి ఉండేవాడిని. నెత్తిగింజలు నేలపడ్డ దగ్గరనుండి, నా పెళ్ళాం నన్ను ఎగతాళి చేయటం మొదలు పెట్టింది. ఈ చుట్ట ఉదంతం వాళ్ళ అన్నలకు చెప్పి నా పరువును కాస్తా తీసేసింది ఎంత పెళ్ళాంఅయితేమట్టుకు, అంతలోకు వచ్చేస్తుందా! గురజాడ అప్పారావుగారి కవిత– '' వట్టి మాటలు కట్టిపెట్టోమ్ '' స్మృతికి వచ్చింది. అయినా ఆ మహాకవి ఈ ఉద్దేశంతో ఆపంక్తులు నా కోసం అని ఉండరని అంతరాత్మ ఘోషించింది.

వాడింకా చుట్టకాలుస్తూనే ఉన్నాడు. అరమోడ్పు నేత్రముంతో, ఏమిటో వాడానందం? మనిషి చాలా బలంగా యున్నట్లు కనిపించాడు. చేతులు శావవాసాల్లా గున్నాయి, వాడి మీసకట్టు చూస్తే ఇంకా భయంగా యున్నాయి. మీసాలు తిరిగి యున్నాయి. శ్రీకృష్ణదేవరాయలు పాత్రకు పనికొచ్చే టట్లున్నాడు గజనిమ్మకాయ తప్పితే నిమ్మకాయనన్నా నిలపగలడు. అటు వంటి వాడితో తగువు మనం పెట్టుకోవడం భావ్యం కాదేమోననిపించింది. అసలే సుకుమారంగా పెరిగిన శరీరం! వాడితోటి బలాబలాలుచూసుకోవడము మంచిది కాదనుకున్నాను. అసలువాడునీకు సమఉజ్జీకాదుఅని అంతరాత్మ ఘోషించింది. పోనీలే,

వీడితో మనబలపక్ష ఎందుకని మన వాక్చాతుర్యము చూపించాలని బుద్ధిపుట్టింది. వాడిదగ్గర కెళ్ళాను ఏలాగో దారిచేసుకొని ఐనా ఒక గున్న ఏనుగును తప్పించు కోలేకపోయాను. ఆ చుట్టేశ్వరునికి. నాకు మధ్యవల్లగా బొంతరాయేశ్వర శిలా విగ్రహములాగా ఒకనల్లటి ఆకారం ఉన్నది, ఇదీ ఒకందుకు మంచిదే అనుకొన్నాను. ఏమయ్యా ? నీకుబుద్ధిలేదూ ? ఇది నీ ఇల్లు అనుకొన్నావా ? అసలు పదిమందిలో ఎలాన డచు కోవాలో తెలియదా ? మరీబొత్తిగా దున్నపోతు లాగా ప్రవర్తిస్తే ఏలాగ ? అని, వాడిమీద సింహంలాగా లంఘించు కొన్నాను. ఐనా ఆ చుట్టేశ్వరుడీ లోకములో ఉంటేగదా ? పరమానంద కందళిత హృదయారవిందుడై ఆనంద మహార్ణవములో ఈదులాడే సొరచేపలాగా ఉన్నాడు, వాడికి అర్థమై నట్లుగా లేదు నా తిట్లు. వాడు చుట్టకాల్చుటలోనే నిమగ్నుడయ్యాడు. నాకుచాలా కోపము వచ్చింది. వాడి చుట్టను చూస్తే ఒళ్ళంతా గగుర్పాటు కలిగింది. చుట్ట కాల్చటం వల్ల కలిగే బాధకన్నా వాడునాకు క్షమాపణ చెప్పుకోలేదను బాధ ఏక్కువయింది. రెండవసారి తిడదామని బుద్ధి పుట్టింది. " ఏయ్ మొద్దూ ! వినుపించుకోవే ? నీకే పశువా చుట్టతోటి కాల్చాలని వచ్చావా ఇక్కడికి ? వాలకంచూడండి దున్న పోతులాగ ! మాట్లాడవేమ్ మొద్దూ, నిన్నే ! క్షమాపణ చెప్పుకోవద్దూ " అని ముగించే సరికి నిద్రావ వస్థనుంచి మేల్కొన్న సింహంలాగా, " అసలు ఏమిటండి నీగోల ఇందాకటి నుంచిచూస్తున్నానీ వాలకం. పోనీలే. కుర్రోడుగదా! అని ఊరుకుంటుంటే మాటలుమితిమీరి పోతున్నాయి" అంటూ చుట్టేశ్వరుడు తనకుడి హస్తాన్ని నాపైకి విసరబోయాడు. వాడిచేయి నాపైకి ఏత్తేటప్పుడు ఒక విధవరాల్ని వాడుమోచేయి తోటి తాడించటం, మా యిద్దరి మధ్యనున్న నల్లశరీరాన్ని తనచేతితో టపీమని బాదడం, ఒకసారే జరిగింది. ఆ విధవరాలు సొమ్మశిల్లి పడిపోయినంత పని జరిగింది. ఆమె వెనకాల ఎవరూ బంధువులులేరు కాబట్టి చుట్టేశ్వరునికి కొంత లాభదాయక మనిపించింది. తప్పు తనదని గ్రహించి నా ముందున్న నల్లశాల్తీని, ఆ విధవరాల్ని క్షమించమని బ్రతిమాలడం మొదలు పెట్టాను. ఇంతలోకి చుట్టేశ్వరుడు దిగవలసిన station కు రైలు చేరింది, చుట్టేశ్వరుడు నా వంక కొరకొరా చూస్తూ రైలు నుండి దిగిపోయాడు.

రైలు పెట్టెలోనున్న వారు నా బాధసంగతి గుర్తించరు, ఓ దార్చే వాళ్ళులేరనే భాధ ఇంకా ఎక్కువైంది. దాంతో చుట్టకాల్పు భాధ ఎక్కువైంది. ఇంతలోకి station ప్లాటు ఫారం మీదచుట్టా, బీడి, సిగిరెట్, కళ్ళి. అంటుంటే నా వళ్ళుమండిపోయింది, పార్వతీశం టోపీలాగా, ఈ చుట్టనన్ను వెంటాడుతూ ఉంది. ఇంతలోకి ఒకాయన రైలులోకి ఎక్కాడు. నాప్రక్కనే వచ్చికూర్చున్నాడు. నడివయస్సు. ఆజానుబాహువు, బుంగమీసాలూ — మనిషిచాలా దిట్టంగా ఉన్నాడు.

ఆ విగ్రహాన్ని చూస్తూంటే పరమానందం కలిగింది అసలు దేశానికి ఇటువంటి వాడుండాలి. అలా లేనందుకు నన్ను నేను నిందించుకున్నాను, ఆటువంటి విగ్రహాన్ని ధరించుటకు వచ్చే జన్మలో సాధ్యపడవచ్చని నాలోనేను సమాధాన పరచుకున్నాను. ఆయనతన జేబునుండి చక్కగా, గుడ్డతో చుట్టబడిన పొగాకు బొంతను తీశాడు. రెండు పొగాకు రేకులను ఆ బొంతనుండి తీసి ఒక పొగచుట్టను, చుట్టటం మొదలు పెట్టాడు. పొగాకయితే మాత్రం మహాకమ్మని వాసనకొట్టింది, ఇంతలోనే చుట్టకాల్పు గుర్తుకు వచ్చి, దవడ మంట అధికం అవుతుంది చుట్టచూసటం వలన భాధఅదిక మవుతుందని తోచింది. ఆయన అలవాటుకు నాకు కోపం వచ్చింది. అతని ముఖం చూస్తుంటే పగిలిన రాచిప్పలాగుంది అనిపించింది. ఉడతలు పీకిన తాటిటెంకలాగ ఉన్నది. నాతో ఏదో కబురుచెప్ప బోయినోరువిప్పాడు. నోరంతా పొగాకు కంపు. కడుపంతా చల్ల కవ్వంతో తరచి వేసినట్లయింది. వాంతి రాబోయింది. బాత్ రూములోనికి వెళ్ళటం చాలకష్టం. అతికష్టం మీద, వాంతిని ఆపుకున్నాను,

పూర్వం నేను డబుల్ టైఫాయిడ్ జర్వంతో బాధపడుతుంటే, అప్పట్లో నాకుకాబోయే మావ అనబడు, మా బంధువుల్లో ఒకాయన తన ప్రేమఅంతటను నా మీదవొలక పోస్తూ, ఇకతనకు నేనల్లుణ్ణిగా

దక్కనేమో ననిభయం కొద్దీ, జ్వరంతో మంచం పై పడుకున్న నాపై వాలిపోయి, గద్గద కంఠంతో, కబేళాకు తీసుక ఎళ్ళుతున్న మేకలాగ, అరవటం మొదలు పెట్టాడు. అప్పుడే చుట్టకాల్చి వచ్చి ఉండటంవ , నోరు, వొళ్ళుఅంతా చుట్టకంపు ఆనీరసంతో. చుట్టకంపు బాధభరించి లేక, వాంతి చేసుకున్నాను. ఆసాయంత్రం జర్వం అధిక మయింది. ఆసంఘటన ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది, వళ్ళుపులకరించింది చేతిరుమాలతో ముక్కును మూసుకొని కూర్చున్నాను, సదరు చుట్టకాల్పు బాధఇంకా తగ్గలేదు. బుగ్గమండుతూనే ఉంది.

ఇంతలో నా వీపు చుర్రుమన్నట్లుగా అనిపించింది. బట్టలు సర్దుతూ ఉన్నవాడిని, ఉలిక్కిపడి వెనక్కి తిరిగాను. ఆడబోయిన తీర్థం ఎదురైన దన్న సామెతలా, మా బావమరిది వచ్చేశాడు. ఏం ? బావ మా ఊరు వస్తానని వారం రోజులక్రితం జాబు వ్రాసావు. నీవు వస్తానన్న రోజునుండి ఈ రోజువరకు రాలేదు. కనుక నేనే వచ్చేశాను అని అన్నాడు. వెనుక నుండి భుజాన్ని తట్టుతూ,

'ఏమిటి అంత అర్జంటు పని ...' అన్నాను నేను.

' ఈ సంవత్సరం నుండి .... మనపొలంలో పొగాకు వేద్దామనుకుంటున్నాం ... నీ ఉద్యోగం మానుకుని అక్కడకు వస్తావేమో కనుక్కుందామని.... ' అన్నాడు అబావమరిది.

" అయితే పొగాకు కంపెని మనేజరుగా చేద్దామని మా ప్లాను... " అన్నాను. " ఏం; . " అన్నాడు.

'పొగాకంతా చుట్టగా చుట్టి ఒక్కసారి కాల్పించేద్దామని చూస్తున్నాను .... చూడు ఈ బుగ్గ మీద ఏమిటో... బుగ్గ నల్లగా కాలి భుగబుగ మండుతోంది.

' నువ్వు చుట్టలెప్పుడు కాల్చడం మొదలెట్టావు బావా... అలవాటు లేనిదో పోశనఅంటే అదే...' అన్నాడు. నాకు వళ్ళుమండింది. " నేను చుట్ట కాల్చటమేమిటి .. చుట్టేనన్ను కాల్చింది ... " అన్నాను భుగభుగ లాడుతూ.

# ప్రేయసీ!

కంచన శీతారామానుజం.

నీ కంటిలో
కను పాపను
కనులారా
కందామని
నీ హృదయంలో
భావాలను
మనసారా
విందామని
ఎన్నోకలలే
కన్నానే
ఎన్నో కోర్కెలు
పెంచానే.

అన్నీ వృధా ఆయినప్పుడు
నిన్నే నే చేరనప్పుడు
నీ వెచ్చని కౌగిలి
పొందని
నీ పెదవులు
చుంబించని
ఈ జీవిత
మెందుకులే !
ఈ లోకము
చీకటిలే !